క్లుప్తంగా

నూతన కమిటీఎన్నిక

దేవరకొండ : సమాచార హక్కు వికాస సమితి దేవరకొండ నియోజకవర్గ నూతన కమిటీని మంగళవారం దేవరకొండలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా బోడ నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కోశాధికారిగా లింగాస్వామి, సహాయ కార్యదర్శిగా ఎర్ర సైదులు, కార్యవర్గ సభ్యుడిగా పి.వెంకటయ్యలతో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో సమాచార హక్కు చట్టం వజ్రాయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సమాచార హక్కు వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

నేడు కొబ్బరికాయల విక్రయానికి వేలం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని కోదండాపురంలోని పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయల విక్రయించేందుకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల ఏడు కొండల్‌యాదవ్ తెలిపారు. ఈ వేలంపాటలో ఆసక్తిగల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిగా టీవీ ప్రసాద్



మిర్యాలగూడ టౌన్ : ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిగా మిర్యాలగూడ కోర్టుకు చెందిన టీవీ ప్రసాద్‌ను నియమిస్తూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఈ నెల 28న ఉత్తర్వులను జారీ చేసింది. ఆ నియామక పత్రాన్ని మంగళవారం నల్లగొండ జిల్లా జడ్జి జగ్జీవన్‌కుమార్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బండి దీప్తీల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ కోర్టుకు చెందిన టీవీ ప్రసాద్ నియమకంపై పలువురు న్యాయవాదులు అభినందించారు.

బేస్ బాల్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, తదితరులు

దేవరకొండ : పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన బేస్ బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. జనవరి 16న ఢిల్లీలో జరిగిన లిటిల్ లీగ్ నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలలకు చెందిన విద్యార్థిని షాలిని మొదటి బహుమతి గెలుపొందగా రోహిత్ తృతీయ బహుమతిని సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించింది.

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ దేవిక

మిర్యాలగూడ : నర్సరీల్లో నాటిన ప్రతి మొక్క పెరిగేలా సిబ్బంది కృషిచేయాలని ఎంపీడీఓ అజ్మీరాదేవిక అన్నారు. మంగళవారం వేములపల్లి మండలంలోని సల్కునూరు, మంగాపురం గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి ఆమె మాట్లాడారు. ఎండిపోయిన మొక్కలను తొలగించి కొత్త విత్తనాలను చల్లి పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్థన్ పాల్గొన్నారు.

సుగంధ ద్రవ్యాలతో అభిషేకం



ద్రవ్యాలతో అభిషేకం చేస్తున్న భక్తులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిషాసురమర్దిని, ముత్యాలమ్మ, అంకాలమ్మ దేవతామూర్తులకు మంళవారం భక్తులు సుంగధద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించారు. ముందుగా ఉదయం గోవుపూజ, శాంతి పఠనం, నిత్యహోమాలు, మంత్రపారాయణం, హరిమంత్ర పుష్పం తదితర సహస్ర పారాయణంతో ఆలయ ప్రధాన అర్చకులు జగన్‌మోహన్‌శర్మ, రాంమోహన్‌శర్మ వేద మంత్రోత్సవాల మధ్య అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బడికి సరికొత్త హంగులు

- 'మన ఊరు –మనబడి' కింద ఏడు పాఠశాలలో పనులు పూర్తి
- రేపు ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- నియోజకవర్గంలో మొదటి విడతలో 132 పాఠశాలల ఎంపిక
- మిగిలిన వాటిలో కొనసాగుతున్న పనులు



కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల



కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన తాగునీటి సౌకర్యం

హాలియా : సర్కార్ బడులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం 'మన ఊరు – మన బడి' కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొదటి విడతలో చేసిన ప్రాథమిక పాఠశాలల్లో అన్ని హంగులతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. వాటిని త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు సుమారు 315 ఉండగా వాటిలో సుమారు 25వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 'మన ఊరు–మనబడి' కార్యక్రమం కింద 132 పాఠశాలలను ఎంపిక చేసిన ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాలలకు ముఖ్యంగా ప్రహరీలు, విద్యుత్ దీపాలు, పచ్చదనం, పర్నీచర్‌తో పాటు 12రకాల మౌలిక వసతులు కల్పించి నూతన శోభ సంతరించుకునేలా రూపకల్పన చేశారు.

మొదటి విడతలో 7 స్కూళ్లు

మొదటి విడతలో మండలానికి రెండు మోడల్ స్కూళ్ల చొప్పున ఏడు పాఠశాలలను ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేసుకున్నారు. 2023–24 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా ఆలస్యం అయింది. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మేజర్, మైనర్ రిపేర్లు, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, డైనింగ్ హాళ్లు, నూతన తరగతి గదులు, శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో కొత్తవి నిర్మాణం, డ్యూయల్ డెస్కులు, ఆల్మారా, కుర్చీలు, పట్టికలు తదితర వాటిని సమకూర్చారు. ఇప్పటి వరకు 7పాఠశాలల్లో పనులు మొత్తంగా పూర్తవగా మరో 125 పాఠశాలల్లో సివిల్ పనులు కొనసాగుతున్నాయి

ఫిబ్రవరి 2న ప్రారంభం

మొదటి విడత ఎంపికైన ఏడు మోడల్ స్కూళ్లను ఫిబ్రవరి 2న ప్రారంభిస్తారు. వాటిలో అనుముల మండలంలో కొత్తపల్లి, పంగవానికుంట తండా ప్రాథమిక పాఠశాలలు ఉండగా మాడుగులపల్లి మండలంలోని కన్నెకల్, గుర్రంపోడు మండలంలో కాల్వపల్లి, మొండివానిగూడెం, నిడమనూరు మండలంలో జంగాలవారిగూడెం, బంటువారిగూడెం, త్రిపురారం మండలంలో చౌళతండా, పలుగుతండా, ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.

వసతులు కల్పించాం



అనుముల మండలంలోని 'మన ఊరు–మనబడి' కార్యక్రమం కింద కొత్తపల్లి, పంగవానికుంటతండా మోడల్ స్కూళ్లను మొదటి విడతలో ప్రారంభించేందుకు సిద్ధం చేశాం. ప్రభుత్వ నిబంధనల మేరకు వసతులు కల్పించాం. మరి కొన్ని పాఠశాలల్లో సివిల్ పనులు కొనసాగుతున్నాయి. ఆ స్కూళ్లల్లో కూడా త్వరితగతిన పనులు పూర్తయేలా చర్యలు తీసుకుంటాం.

– బాలునాయక్, ఎంఈఓ, అనుముల మండలం

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.3.80కోట్లతో మండలంలోని పలు గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు నూకల హనుమంత్‌రెడ్డి, లి జగదీష్, ఒగ్గు జానయ్య, ప్రసాద్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్‌రావు, నాయకులు ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ : తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు హనుమంత్‌రెడ్డి, చాంద్‌పాషా, ఎండి.హబీబ్, అసోసియేషన్ సెక్రటరీ నఫీసుద్దీన్ అహ్మద్, నాయకులు దస్తగిర్ అన్సారీ, ఎండీ సాజిద్, మహమూద్‌అలీ, అహ్మద్‌పాషా, సబీనుద్దీన్, కలీం, జానిపాషా, ఇంతియాజ్, ఇనయతుల్ల, అజీముద్దీన్, అసీంబాబు, జమాల్, అమ్జద్, అబ్బాస్‌అలీ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర కొటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల ఇండోర్ స్టేడియంలో క్లియో స్పోర్ట్స్ ఇంటర్ స్కూల్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడికి క్రమ శిక్షణ అనేది ఎంతో అవసరమని క్రీడలు, దేహదారుఢ్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల అనేది అవసరమని, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. పోటీల్లో గెలిస్తే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థులు, క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియంలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, కోచ్ మాదరబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీ డాహిల్ స్కూల్, 29వ వార్డు బంగారుగడ్డ, 36వ వార్డు శాంతినికేతన్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18ఏళ్ల వయస్సుపై బడిన వారి వరకు కూడా కంటి వెలుగును వినియోగించుకోవచ్చన్నారు. అవసరమైన వారందరికీ కంటి పరీక్షలు నిర్వమించి కళ్లద్దాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో మూడు, నాలుగు రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ఎండీ జావీద్, డిప్యూటి డీఎంహెచ్‌ఓ కేసారవి, డాక్టర్లు లక్ష్మిప్రసన్న, వైష్ణవి, ఝాన్సీ, టీఎంసీ బక్కయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లులతో పాటు వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని ఎల్లారెడ్డిబావి గ్రామంలో రూ.3.25 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.15లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులతో పాటు పాత్లావత్(పి) గ్రామంలో రూ.40లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గామపంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మహార్దశ వచ్చిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీఓ శర్మ, శిరందాసు కృష్ణయ్య, చింతపల్లి సుభాష్‌గౌడ్, రాజ్‌కుమార్, శ్రీనయ్య, పర్వతాలు, వెంకటయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రామస్వామి, భూపతిరెడ్డి, రాములు, పాల్గొన్నారు.

తపస్విని పరామర్శించిన బీజేపీ నాయకులు

మిర్యాలగూడ : వేములపల్లి బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి కూతురు తపస్వి బోన్ కేన్సర్ వ్యాధికి చికిత్స పొంది హైదరాబాద్ నుంచి మంగళవారం ఇంటికి రాగా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, ఓబీసీ అధ్యక్షులు కొండేటి శేఖర్, నరేష్, సాంబమూర్తి పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఆరోపణలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ

దేవరకొండ : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు సరికాదని ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ అన్నారు. మంగళవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై బీఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భా గంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ నాయకులు రమావత్ రమేశ్‌నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఎస్పీతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజారావు, లలిత, దయాకర్, జాన్, మంగునాయక్ పాల్గొన్నారు.

బీసీ యువగర్జనకు తరలిరావాలి



మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ : ఫిబ్రవరి 8, 9 తేదీల్లో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించే బీసీ యువగర్జనకు బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ యువజన సంఘం వేములపల్లి మండల అధ్యక్షుడు చిలకమర్రి ఇంద్రచారి పిలుపునిచ్చారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా బీసీల హక్కులకై పోరాటం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. దేశ జనాభాలో బీసీల కుల గణన చేసి బీసీల లెక్కలు తేల్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించాలన్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ఆందోళనలో ప్రతి ఒక్క బీసీ పాల్గొనాలని ఆయన కోరారు.

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 8, 9వ తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే బీసీ యువగర్జనకు తరలిరావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ' విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆర్లపూడి శ్రీను, పాలిశెట్టి అజయ్, ఇంద్రాచారి, గంగాధర్, గోపి పాల్గొన్నారు.

గిరిజనులపై కపట ప్రేమ చూపుతున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న నరేష్‌నాయక్

పెద్దవూర : నాలుగేళ్లుగా ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై కపట ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రమావత్ నరేష్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్టీ కార్పొరేషన్ రుణాలకే దిక్కులేదని, గిరిజన బంధు ఇస్తామని ప్రగల్భాలు పలుకుతూ గిరిజనులను మరోసారి మోసం చేయటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బాణావత్ శివనాయక్, నాయకులు శ్రీరాంనాయక్, మత్రిభాయ్, సీతారాం, శర్మన్, రాందాస్ పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

డిండి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వీరబోయనపల్లి(కిష్టంపల్లి గేటు) సమీపంలో ఈనెల 26న ప్రారంభమైన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో మండలంలోని ఎస్‌ఎస్‌హెచ్(శేషాయి కుంట) టీం మొదటి విజేతగా, డీసీసీ(డిండి)టీం రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌హెచ్‌టీంకు రూ.25116, డీసీసీ టీంకు రూ.10116 నగదు బహుమతితోపాటు కప్‌ను క్రీడా పోటీ నిర్వాహకులు సురేష్, వరికుప్పల శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా కమిటీ సభ్యులు సైదులు, వెంకటేష్, రాజు, వినోద్, మహేష్, హరీష్, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



విజేత టీంకు కప్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



పెద్దవూర కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న జీసీడీఓ సరిత

పెద్దవూర : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్, పదో తరగతులలో వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జీసీడీఓ (గర్ల్స్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) సరిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, మెనూ వివరాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూను అమలు చేయాలని, ప్రతివారంలో సోమ, బుధ, శుక్రవారాలలో ఉడకబెట్టిన గుడ్లను అందించాలని సూచించారు. కేజీబీవీలోకి అనుమతి లేకుండా ఇతరులను అనుమతించరాదని తెలిపారు. ఇంటర్మీడియట్ నూతన భవనం పనులు పూర్తి కావచ్చినట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో నూతన భవనంలోనే ఇంటర్ తరగతులను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాలకు గేటును ఏర్పాటు చేయాలని ఆమెకు విన్నవించారు. ఆమె వెంట మండల నోడల్ అధికారి కె.శ్రీనివాస్, కేజీబీవీ ఎస్‌వో జ్యోత్స్న, ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, శ్రవంతి, శోభ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని చకోలంతండాకు చెందిన కుర్ర గోపానాయక్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి చకోలంతండాకు వెళ్లి గోపానాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు బిచ్యానాయక్, శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కోటియానాయక్, మాజీ ఎంపీటీసీ కుర్ర దేవు, నాయకులు మంజీనాయక్, సర్మన్, లాలూనాయక్, రమేష్, పూల్‌సింగ్, రాజు, రఘు, సలీం, రెడ్యా, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పస్నూరి యుగేందర్‌రెడ్డి, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు కోరారు. మంగళవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న రెండో విడత ×కంటి వెలుగు₹ కార్యక్రమాన్ని వారు సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు రావుల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, రావుల సత్యనారాయణ, కూర సాలయ్య, డాక్టర్ రసూల్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

మిర్యాలగూడ అర్బన్ : వేములపల్లి మండలం అమనగల్లు మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ మంగళవారం ఆ సంఘం ఎన్నికల నిర్వహణ అధికారి కె.సురేష్ విడుదల చేశారు. ఈనెల 3వతేదీ నుంచి 6వరకు నామినేషన్ల స్వీకరణ, 7న పరిశీలన, 8న స్వీకరణ ,ఉపసంహరణ అనంతరం 13న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఎన్నికలకు ప్రతి సభ్యుడు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

సురక్షితంగా గమ్యానికి చేర్చడమే ధ్యేయం

మిర్యాలగూడ టౌన్ : ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చడమే ఆర్టీసీ ధ్యేయమని ఆ సంస్థ మిర్యాలగూడ డిపో డిప్యూటీ మేనేజర్ వీరబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ఆటో స్టాండ్లు వద్ద 'ప్రజల వద్దకు ఆర్టీసీ' అనే కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులు ఎక్కాలని సూచించారు. పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ చాలా వరకు చేయి ఎత్తిన చోట బస్సులను నిలపడం లేదని, ఏమైనా లగేజీ ఉంటే బస్సులు ఆపకుండా వెళ్తున్నారన్నారు. ఈవిషయంపై డీఎంకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రయాణీకులు, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

నిడమనూరు : రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని వేంపాడ్ వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ శోభన్ బాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన పూస సంతోష్ చేపల వ్యాపారం చేస్తుంటాడు. రోజు మాదిరిగా సోమవారం సాయంత్రం మిర్యాలగూడకు వెళ్లి రాత్రి బైక్‌పై నిడమనూరుకు తిరుగుప్రయాణం అయ్యాడు. మార్గమధ్యలో మండలంలోని వేంపాడ్ వద్దకు రాగానే అదే సయమంలో నిడమనూరుకే చెందిన సల్వాది శ్రీనయ్య లారీని అజాగ్రత్తగా యూ టర్న్ తీసుకుంటూ బైక్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో బైక్‌పై ఉన్న సంతోష్ కింద పడిపోవడతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. సంతోష్ తల్లి పూస జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శోభన్‌బాబు తెలిపారు.

ఎస్‌ఓపై చర్యలు తీసుకోవాలి

పెద్దవూర : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్(ఎస్‌ఓ) పై చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కేజీబీవీ విద్యార్థినులకు మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు నాగార్జునసాగర్ ప్రభుత్వ కమలానెహ్రూ ఆస్పత్రిలో నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వాల్సి ఉండగా, కొన్నిరోజులు మాత్రమే తీసుకెళ్లారని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే వార్షిక పరీక్షల్లో సరైన శిక్షణ లేనందునా ఏమి రాయాలో తెలియక సంశయంలో ఉన్నారని ఆరోపించారు. సమావేశంలో సర్దార్‌నాయక్, నియోజకవర్గ నాయకులు రాజునాయక్, వెంకటేష్, అశోక్, చంటి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నేటి నుంచి ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు బుధవారం నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు హాజరయ్యే భక్తులకు అన్ని వసతులతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న మిషన్ భగీరథ కార్మికులు

పెద్దఅడిశర్లపల్లి : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రంగారెడ్డి గూడెం స్టేజీ వద్ద గల కోదండాపురం నీటి శుద్ధి కేంద్రం వద్ద మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కింగ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటింటికి మంచి నీటిని అందించే కార్మికులకు కష్టాలే మిగిలాయన్నారు. 6న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త మహాధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజవవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మికులు వెంకటేశం, ఎండీ నవాబు, వేణు పాల్గొన్నారు.